క్లుప్తంగా

ప్రతిభకు సన్మానం



భిక్కనూరు: మెధోశక్తి పోటీల్లో ప్రతిభ కనబర చిన మధుమితకు మండలంలోని జంగంపల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించి జ్ఞాపికతో పాటు రూ. 5,116 నగదు అందజేశారు. ఇటీవల బెంగూళూరు జరిగిన ప్రపంచ మెధోశక్తి పోటీల్లో జూనియర్స్ విభాగంలో రెండో స్థానం దక్కించుకున్న విషయం తెలిసిందే.

బహుమతుల పంపిణీ



కామారెడ్డి రూరల్: మండలంలోని తిమ్మక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.అదేవిధంగా విశ్రాంత ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేశారు. ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



కామారెడ్డి టౌన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని కామారెడ్డి ఆర్డీవో కె. శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. రహదారి భద్రత నెల అనే కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ రహదారి, ఆర్డీవో కార్యాలయం, నిజాంసాగర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవన్నారు. ఇండి గ్రిడ్ లైన్ మేనేజర్ వంశీకృష్ణ, మేజేజర్ తుమ్మల నరేష్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో వివాదం

లింగంపేట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం కొర్పోల్ గ్రామంలో ఏటా సర్పంచ్ మంజుల జెండా ఎగురవేస్తున్నారు. ఈ సారి తనకు అవకాశం కల్పించాలని ఉపసర్పంచ్ సాయవ్వ కొడుకు పోచయ్య కోరడంతో ఇరువురి మధ్య మాటా మాట పెరిగి దాడులు చేసుకున్నారు. సర్పంచ్ భర్త నర్సింలుకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాలు ఒకరిపై మరొకరులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భవన నిర్మాణ సంఘం కార్యవర్గం ఎన్నిక



మాచారెడ్డి: భవన నిర్మాణ సంఘం మాచారెడ్డి మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింబాద్రి, ఉపాధ్యక్షులుగా సతీష్, లక్ష్మణ్, స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌కిషన్, ప్రచార కార్యదర్శులుగా రవీంద్రచారి, రవీందర్‌రెడ్డి, నవీన్, రాజు, ఐలయ్య, చంద్రంలను ఎన్నుకున్నారు. కోశాధికారిగా అనిల్, కార్యవర్గ సభ్యులుగా జుంకిలాల్, దాసు, కిషన్ ఎన్నికయ్యారు.

ధ్యానంతో ఆరోగ్యం

భిక్కనూరు: ధ్యానంతోనే మానసిక ప్రశాంతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని పిరమిడ్ ఫౌండేషన్ మాస్టర్ వంశీ కిరణ్ అన్నారు. జంగంపల్లిలో శిరిడీసాయి ఆలయంలో ధ్యానం గురించి అవగాహన కల్పించారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

మండల కేంద్రమైన భిక్కనూరు లో ఓంశాంతి భవన నిర్మాణ పనులకు సర్పంచ్ తున్కి వేణు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ నాగభూషణంగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహరెడ్డి, ఓంశాంతి ప్రతినిధులు జయబహెన్, గుంటుకు రాజు, పబ్బ నాగరాజు సువర్ణ పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

లింగంపేట: మండల కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాలకు 1983–84 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ. లక్ష విలువ చేసే 400 పుస్తకాలు, ఇతర సామగ్రిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గాయకుడు, రచయిత బోనాల ప్రకాష్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు బాల్యంలో పునాది వేసిన పాఠశాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వహీద్‌సిద్దిఖీ, పూర్వ విద్యార్థులు కమ్మరి వెంకటేశం, సురేందర్, దుర్గారెడ్డి, పవన్, ఎస్ఎంసీ చైర్మన్ అశోక్, గ్రామ పెద్దలు అమృత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

74వ గణతంత్ర వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దోమకొండలో వివిధ రకాల వస్తువులతో నిర్వహించిన మేళాను అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించారు. – సాక్షి, నెట్‌వర్క్


మాచారెడ్డి పీఎస్‌లో జెండా ఆవిష్కరించిన ఎస్సై


గోపాల్‌పేటలో ప్రదర్శిస్తున్న జెండా


కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో..


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్


బాన్సువాడ తహసీల్దార్ కార్యాలయంలో..


ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే సురేందర్


బాన్సువాడలో ఆర్డీవో రాజాగౌడ్ ఆధ్వర్యంలో..


నాగిరెడ్డిపేట తహసీల్దార్‌కు విద్యార్థుల సెల్యూట్


కామారెడ్డి రైతు సంఘాల ఆధ్వర్యంలో..


దోమకొండలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుధాకర్, సిబ్బంది


పిట్లం మండలం కారేగాంలో జవాన్‌కు సర్పంచ్ సన్మానం


పెద్దకొడప్‌గల్ తహసీల్దార్ దశరత్ ఆధ్వర్యంలో..


రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో..


బిచ్కుందలో చిన్నారులు..


మద్నూర్‌లో తహసీల్దార్ అనిల్‌కుమార్


రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో..


దోమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో..


నిజాంసాగర్‌లో ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి


పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత


లింగంపేట తహసీల్దార్ కార్యాలయంలో..


లింగంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి


లింగంపేటలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో..


గాంధారిలో తహసీల్దార్ గోవర్ధన్..


సదాశివనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..


నాగిరెడ్డిపేట మండలం రాఘవపల్లిలో..

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం


మాట్లాడుతున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

బిచ్కుంద: కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న జుక్కల్ నియోజక వర్గంలో పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకొద్దామని మాజీ ఎమ్మెల్యే గంగారాం కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం బిచ్కుందలో నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో అందరం కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటాలు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఒక్క డబుల్ బెడ్రూం కూడా తీసుకురాలేదన్నారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, నాయకులు నాగ్‌నాథ్, వెంకట్‌రెడ్డి, గౌస్, కలింపటేల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వవైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

రామారెడ్డి: ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడాన్ని పాదయాత్ర ద్వారా ఇంటింటికి తీసుకెళ్తానని ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్ పేర్కొన్నారు. గురువారం కాలభైరవుడి ఆలయంలో పూజలు చేసి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పేదలు మరింత నిరుపేదలయ్యారని, కరెంట్ బిల్లుల మోతతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. మండలంలోని ఇసన్నపల్లి, రామారెడ్డి, కన్నాపూర్ తండా, కన్నాపూర్ గ్రామాలలో పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, పోసానిపేట సర్పంచ్ గిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి భిక్కనూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, తూర్పు సుబ్బయ్య, నామాల రవి, శివారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


మాట్లాడుతున్న కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని హరిజనవాడలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను నిర్వహించారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఖాలేక్, హన్మండ్లు, మాసాని శేఖర్‌రెడ్డి, శేఖర్, అలిబిన్ అబ్దుల్లా, గుడాల నగేష్, విజయ్‌కుమార్, దొంతురాం కాశీరం, శంకర్, షహీద్, లక్ష్మణ్, అరిగె సాయిలు, అసద్, సురేష్‌బాబా, నబి, పెర్క గంగారం, బొంగు గంగారం తదితరులు ఉన్నారు.

పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు

పిట్లం: పేదలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీ బీబీ పాటిల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. బిచ్కుంద పీఠాధిపతి సోమయప్ప స్వామిజీతో కలిసి పాఠశాలలో నిర్వహించిన అక్షర అభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వాసరి రమేష్, నాయకులు రవిచంద్ర, జగదీష్, సత్యం, శశి, బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.


పిట్లంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేస్తున్న ఎంపీ బీబీ పాటిల్

ఆధ్యాత్మికం

■ వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



దోమకొండ: మండలంలోని సంఘమేశ్వర్ గ్రామ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ, స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు లోయపల్లి శ్రీనివాస్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శంభూరెడ్డి, ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ, సరస్వతి దీక్ష స్వాములు తుకారం, అరుణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

■ ధర్మశాల ప్రారంభం

దోమకొండ: మండల కేంద్రం శివారులోని అంద్యాలపల్లి అంజనేయస్వామి ఆలయంలో గురువారం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం భక్తుల ఆర్థిక సహాయంతో నిర్మించిన ధర్మశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కొండల్‌రెడ్డి, నర్సింలు, రాజు, సుధాకర్‌రెడ్డి, శేఖర్, శ్రీకాంత్‌చారి, చంద్రశేఖర్, అంజల్‌రెడ్డి, శ్యాంకుమార్ పాల్గొన్నారు.



నిజాంసాగర్: మండలంలోని మంజీరా పాఠశాలలో సరస్వతి వేషధారణలో ఉన్న చిన్నారి ఆకట్టుకుంది. బూర్గుల్ సాయిబాబ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు విజయ్‌కుమార్, రాజశేఖర్, బాలకిష్టయ్య, అబ్జల్, మనీశ్‌రెడ్డి, రాములు, సాయాగౌడ్ పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఐరేని నర్సయ్య, ప్రతినిధులు గణేష్, నాగరాజు, సిద్దరాములు, శంకర్, లింగం, అర్చకులు శివశర్మ పాల్గొన్నారు.

■ శివాలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహారాజ పోషకుల ఆధ్వర్యంలో శివస్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

■ పెద్దమ్మ ఉత్సవాల్లో మాజీ మంత్రి షబ్బీర్‌అలీ..



దోమకొండ: మండలంలోని అంచనూరు వన దుర్గ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో గురువారం కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని షబ్బీర్‌అలీ తెలిపారు. నాయకులు ఇలియాస్, అనంతరెడ్డి, భీంరావ్, మద్ది చంద్రకాంత్‌రెడ్డి, అబ్రబోయిన స్వామి, సీతారం మధు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



ఎల్లారెడ్డి: పట్టణంలో గురువారం సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

ఉచిత వైద్య పరీక్షలు



మద్నూర్: మండల కేంద్రంలో గురువారం వేర్వేరు చోట్ల నిర్వహించి ఉచిత వైద్య శిబిరాలకు అపూర్వ స్పందన లభించింది. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో బాన్సువాడకు చెందిన సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ వైద్యుల బృందం పాల్గొని వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి సమీపం దేగ్లూర్‌లోని సంజీవని ఉమెన్స్ స్పెషాలిటీ ఆస్పత్రి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు వాగ్దేవి సామినేని, శివానంద గోగ్రె, మమత పవార్, అవినాష్ పవార్, ఎక్లారే కపిల్, ఏస్‌కే ఎక్లారే పాల్గొన్నారు.

వైద్యుల రక్తదానం

కామారెడ్డి టౌన్: చిన్న పిల్లల వైద్యుల ఆసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ వైద్యులు శ్రీనివాస్, విజయ్‌రాజ్, వెంకటేశ్వర్లు, ముత్యపు నాగేందర్ తదితరులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



కామారెడ్డి రూరల్: జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా డెయిరీ టెక్నాలజీ కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల పశువైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే మెరుగైన ఆరోగ్యం, ప్రాముఖ్యత గురించి వివరించారు.